తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

గురువారం 21 ఆగష్టు 2025

పేజీలు : 8




Follow :

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

○వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, ఇండ్లు

○ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తా

○నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ఎమ్మెల్యే



**దేవరకొండ, ఆగస్టు 20 (జనంసాక్షి)** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచి తమ కలంతో,గలంతో సమాజానికి వెన్నుముకై నిలుస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు, అధ్యక్షులు వైయస్ కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇంటి స్థలాలు, ఇళ్ల కోసం పోరాడుతున్న జర్నలిస్టుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ స్థలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాంటి వారు పత్రిక విలేకరులని,ప్రజలకు మంచి వార్తలను అందించే విధంగా విలేకరులు పనిచేయాలని,తమ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. అనవసరపు వ్రాతలు రాయకుండా ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా వారి మన్ననలు పొందాలని అన్నారు. వివాదస్పద వార్తలకు చోటు ఇవ్వకుండా విలేకరులు జాగ్రత్త పడాలని కోరారు.ప్రజలకు ఉపయోగపడే వార్తలను వ్రాయలని ఆయన కోరారు. దేవరకొండ ప్రింట్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి, తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం రిపోర్టర్ ముసిని అంజన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ప్రింట్ ప్రెస్ క్లబ్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.





## వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో

# ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**వైరా రిజర్వాయర్ బోటింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**వైరా, ఆగష్టు 20 (జనంసాక్షి)** వైరా నియోజకవర్గ కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను బోటింగ్ ప్రాంతాన్నిపరిశీలించారు ఈ సందర్భంగా పర్యాటకశాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు అనంతరం మత్స్యశాఖ విత్తన కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ ఆకస్మిక తనిఖీ చేశారు మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు మున్సిపల్ కార్మికులతో మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను చెత్తను తొలగించాలని కోరారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి మత్స్య శాఖ శాఖ శివప్రసాద్, తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు మండల అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా

**జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు**

**యూరియా సక్రమ పంపిణీకి చర్యలు తీసుకోవాలి**

**జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మిర్యాలగూడ, ఆగస్టు 20, (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియాను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా పై మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలతో కలసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. గత రాత్రి జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ,ఈ యూరియాను ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం ఉన్నంత మేర కేటాయించడం జరిగిందని తెలిపారు. యూరియా సక్రమ పంపిణీకి రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల

మిగతా 2లో

# పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సులు

**ఆర్టీసీ వారి పుణ్యక్షేత్ర దర్శిని (యాత్రలు) సద్వినియోగం చేసుకోవాలి**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ & డిపో డియం తల్లాడ రమేష్ బాబు**

**దేవరకొండ,ఆగస్టు 20 (జనం సాక్షి)** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుణ్య క్షేత్ర దర్శిని(యాత్రలు) పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల్లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సుల ప్రయాణికుల సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుణ్యక్షేత్ర దర్శిని కొరకు ప్రత్యేకంగా రూపొందించిన కర పత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. దేవరకొండ ఆర్టీసీ డిపో వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ అందిస్తున్న సేవలను భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల




సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి ధర్మశాల ధర్మకర్తల ఆధ్వర్యంలో పాస్నునూరి నాగభూషణం, మార్తా వెంకటేష్ కు ఘనంగా సన్మానం

**భువనగిరి, ఆగష్టు 20( జనంసాక్షి)**

భువనగిరి పట్టణం లొ ని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వారి ఆలయం లొ మహాలక్ష్మి ధర్మశాల ధర్మ కర్తల వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాస్నూనూరి నాగభూషణం కి మరియు జిల్లా అధ్యక్షులు మర్త వెంకటేష్ కి ఈ పదువు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేంద్ర కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వార్తక సంఘ అధ్యక్షులు హనీస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ధర్మ శాల చైర్మన్ మంచి కంటి కృష్ణ మూర్తి మాట్లాడుతు ధర్మ శాల అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని తెలిపారు. ఈ



కార్యక్రమం తాంగేళ్లపల్లి రవి కుమార్,వాసవి గుడి చైర్మన్ కూరెళ్ల జనార్దన్, పెద్ది మురళి, శామ్ గటని, రచ్చుమల్ల రమేష్, జూలూరు కృష్ణ మూర్తి పస్నూనూరి మనోహర్, సంతోష్, బిలీదే ఆనంద్ తదితరులు పాల్గున్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: హాలియా సీఐ, ఎస్ఐ

హాలియా, జనం సాక్షి, ఆగస్టు 20:

హాలియా సర్కిల్ పరిధిలో గల గ్రామాలలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిర్వహించుకోవాలనీ హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్.ఐ సాయి ప్రశాంత్ లు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఏర్పాటు చేసుకునే ప్రతి విగ్రహానికి పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలనీ గ్రామాల వారిగా ప్రతి విగ్రహానికి ఒక నెంబర్ ఉంటుందని ఆ నెంబర్ ఆధారంగా నిమజ్జనం సమయంలో పోలీసుల వారికి విషయాన్ని తెలిపి నిమజ్జనం చేసుకోవాలన్నారు. గ్రామాలలో ఉండే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఏ రోజుకు ఆ రోజు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పటిష్ట భద్రత చేపడుతున్నట్లు తెలిపారు. ఘర్షణలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు చేపట్టుకోవాలనీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చెరువులు,కుంటలు పూర్తిగా నిండేంతవరకు

# ఏకేపీబిర్ ద్వారా నీటిని విడుదల

### దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

**పి.ఏ.పల్లి,ఆగష్టు 20,(జనంసాక్షి)**

అక్కంపల్లి రిజర్వాయర్ బి7 హైలెవల్ కెనాల్ ద్వారా గుడిపల్లి పలుగుచెరువు మరియు ఇతర చెరువులు కుంటలను నింపుటకు అధికారులతో కలసి నీటిని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నీటిని విడుదల చేశారు. ఏకేబిఆర్ లో ఎప్పటికప్పుడు నీటి నిల్వలు స్థిరంగా ఉంచుతూ 7%దీ% హైలెవల్ కెనాల్ పరిధిలోని అన్ని చెరువులు,కుంటలు పూర్తిగా నిండేంతవరకు నిరంతరాయంగా నీటి విడుదల కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షులు వీరబోయిన యల్లయ్య యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి,నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,గుడిపల్లి మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,గుడిపల్లి మాజీ వడ్లపల్లి చంద్రారెడ్డి,చిలుకూరి భద్రయ్య,ఎలుగూరి మధుసూదన్ రెడ్డి,బోయ సుధాకర్ రెడ్డి,ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్,వడ్లపల్లి వెంకట్ రెడ్డి,భూతం సైదులు,సూరబోయిన శ్రీనివాస్, జానపాటి రామలింగం, నిమ్మల నర్సింహా, స్వామి,కొమ్ము గిరిబాబు, భూతం పెద్ద సైదులు, యర్ర వెంకటేశ్వర్లు,గోసంగి స్వామి ,గణపురం మహేష్ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా

అధికారులు సమన్వయంతో పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై ఎక్కువ గా ఉందని తెలిపారు. యూరియా సక్రమ సరఫరా లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు . తహసిల్దారులు సైతం ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీచేయాలని చెప్పారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని, ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా, అవసరమన్న యూరియా, తదితర వివరాలను తెలియజేశారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మొత్తం 19500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు సుమారు 14000 మెట్రిక్ టన్నులు యూరియాను సరఫరా చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.

# మిడ్ వెస్ట్ క్వారీ తో ఇబ్బందులు పడుతున్నాం..

**క్వారీ విస్తరణకు అనుమతులకు ఇవ్వొద్దు**

**తూతూ మంత్రంగానే ప్రజాభిప్రాయ సేకరణ**

**నల్లబండగూడెం, మంగలి తండా గ్రామస్తులు ఆరోపణ**

**కోదాడ, ఆగష్టు20 (జనంసాక్షి):**

కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ రెవెన్యూ మిడ్ వేస్ట్ గ్రానైట్ క్వారీ విస్తరణకు ప్రభుత్వం అనుమతులకు ఇవ్వద్దని నల్లబండగూడెం ,మంగలి తండా గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ గ్రానైట్ నిర్వాహకలు మాప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ వారు ఆరోపించారు. క్వారీ పేలుళ్ల ధాటికి వారి ప్రాణాలతోపాటు ఆస్తులు పోయే ప్రమాదముంది.క్వారీలలో రాళ్లను పేల్చడం వల్ల కలిగే శబ్దాలు చుట్టుపక్కల ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని, ముఖ్యంగా రాత్రివేళల్లో నిద్రకు ఆటంకం కలిగిస్తున్నాయి.

క్వారీలలో జరిగే కార్యకలాపాల వల్ల వెలువడే ధూళి చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి, ప్రజల ఆరోగ్యంపై, పంటలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.భూమి కంపించడం వల్ల ఇళ్లు దెబ్బతింటాయి, పగుళ్లు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.క్వారీలలో ఉపయోగించే రసాయనాలు నీటిలో కలిసి, నీటిని కలుషితం చేస్తాయి, తద్వారా తాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుంది అని వాపోతున్నారు . హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుకుని క్వారీ ఉండడంతో..క్వారీలకు సంబంధించిన వాహనాల రాకపోకల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది అన్నారు..ధూళి, కాలుష్యం కారణంగా ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులుతో



బాధపడుతున్నారు.క్వారీలలో నీటిని ఎక్కువగా ఉపయోగించడం వల్ల, భూగర్భ జలాలు అడుగంటిపోతాయి అని పేర్కొన్నారు.

**సరైన రీతిలో ప్రజాభిప్రాయ సేకరణ జరగలే!**

ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ గురించి మంగళవారం క్వారీలో ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నడిచింది. ప్రజాభిప్రాయ సేకరణ ఉందని చుట్టుపక్కల గ్రామాలలోని నల్లబండగూడెం మంగలి తండా గ్రామస్తులకు నేరుగా సమాచారం ఇవ్వకుండా కేవలం వారికి అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే సమాచారం ఇచ్చి క్వారికి అనుకూలంగా విస్తరణ కోసం చెప్పించుకున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే గ్రామాలలో చాటింపు వేయించి ప్రజలకు నేరుగా సమాచారం ఇవ్వాలి కానీ కొంతమంది సెలెక్ట్ చేసిన నాయకులకు మాత్రమే సమాచారం ఇవ్వడం ఏమిటనీ వారు ప్రశ్నించారు.... మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పరిగణంలోకి తీసుకోకుండా నేరుగా కలెక్టర్ క్వారీ వద్దకు వచ్చి గ్రామస్తుల తోటి తిరిగి మరలా ప్రజాభిప్రాయ కార్యక్రమం చేపట్టాలని వారు కోరుకుంటున్నారు...

**నామమాత్రంగానే కొనసాగిన ప్రజాభిప్రాయ సేకరణ..**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు..**

కోదాడ మండలం నల్లబండ గూడెం గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 194,195, 198 నెంబర్ లో ప్రభుత్వ భూమి మిడ్ వేస్ట్ ప్రైవేటు లిమిటెడ్ వారికి ప్లీజ్ కింద నల్ల గ్రానైట్ వెలికి తీయడానికి ప్రతిపాదించిన పనులకు మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ నామమాత్రంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ నిర్వహించారనీ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు ఆరోపించారు. ఇట్టి బ్లాక్ గ్రానైట్ పరిశ్రమకు 25 ఎకరాలు కేటాయించడం తగదని ఈ పరిశ్రమకు అనుమతులు ఇవ్వవద్దని ఆయన కోరారు. మిడ్ వేస్ట్ గ్రానైట్ యజమాన్యం గతంలో గ్రానైట్ వెలికి తీసిన పెద్దపెద్ద బొందలు తాడిచెట్టు అంతా లోతు ఉండడంతో మట్టితో పూడ్చకుండా వదిలేయడం వల్ల నీటి నిల్వ ఉండే పశువులు మేకలు మనుషులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అట్టి పనులు చేపట్టిన తర్వాతనే అనుమతి ఇవ్వాలని కోరారు.

**బ్లాస్ట్ తో బావిలో నీళ్లు ఇంకిపోతున్నాయి:**

**కనక లింగయ్య రైతు ఆవేదన:**

మిడ్ వేస్ట్ క్వారీలో బాంబ్ బ్లాస్ట్ లు బాగా జరుగుతున్నాయి. దీంతో వ్యవసాయ బావులన్నీ నాశనం అవుతున్నాయి. బావిలో నీళ్ళని ఇంకిపోతున్నాయి. పంట పొలాలకు భారీ నష్టం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం భారీ బాంబ్ బ్లాస్ట్ కు పొలంలో కలుపుతీస్తున్న మహిళలపై గ్రానైట్ రాయి కొద్దిపాటి దూరములో పడ్డది. ఇది రెండోసారి కావడంతో పొలంలో పనిచేయడానికి కూలీలు సైతం రావడంలేదని రైతు అన్నారు.





## బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు**

వేములపల్లి ఆగస్టు 20( జనం సాక్షి)
మిర్యాలగూడ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేయాలని ఆ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు అన్నారు. బుధవారం బహుజన సమాజ్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జీ షేక్ గాలిబ్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొనినాయకులకు ,కార్యకర్తల పార్టీ బలోపేతంపైదిశనిర్దేశం చేశారు. అనంతరం యువజన సమాజ్ పార్టీ నాయకుడు వట్టెపు అనుదీప్ రాజు ను మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జీ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు గా బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షు లు రవిశంకర్ గౌరవఅతిథులు గా జిల్లా కోశాధికారి పుట్టల దినేష్ , తోపాటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి విష్ణు నాయకులు సందీప్ కిషన్ ప్రశాంత్ గోవింద్ చింటూ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో ఘనంగా ఊరబోనాలు



**హాలియా, ( జనం సాక్షి), ఆగష్టు 20:**
హాలియా మున్సిపాలిటీలో బుధవారం సాయంత్రం హాలియా పెదకాపు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో లోక కళ్యాణం లో భాగంగా ఊర బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాల నిర్వహించి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో కుందూరు రాజేందర్ రెడ్డి, కున్ కృష్ణారెడ్డి, సభావత్ పాండు నాయక్, ముజ్జ శివరామయ్య, చిందే లక్ష్మణ్, పాంపాటి శ్రీనివాసు, చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు, వెంకట్ రెడ్డి, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, నామని సుధాకర్ దండరామిరెడ్డి, కుందూరు రాజిరెడ్డి, వివిధ కుల సంఘ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

మునుగోడు (జనం సాక్షి)

### పాల్వాయి గ్రామంలో ఘనంగా శ్రావణమాసం బోనాల జాతర

**గుర్రంపోడు ఆగష్టు 20 (జనంసాక్షి) :**
గుర్రంపోడు మండలం పాల్వా యి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ఊరదేవతలకు నైవేద్యా లు సమర్పించుకుటకు గ్రామాల్లో మహిళలు బోనాలు ఎత్తుకొని డబ్బు వాయిద్యాలతో గ్రామదేవతలకు తమ కోరికలను నెరవేర్చాలని గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధి గా పండాలని గ్రామ దేవతలను వేడుకొని బోనాలను సమర్పించినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు వెంకటాపురం అచ్చాలు గట్టుపల్లి మణిపాల్ రెడ్డి రంగరాజు వెంకటేశ్వర్లు మాచిన కొండల్ రెడ్డి జోగు వెంకన్న గిరి వెంకట్ గౌడు బొడ్డుపల్లి ధర్మయ్య సర్పంచ్ బొడ్డుపల్లి సహదేవులు తల్లోజు బ్రహ్మచారి మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## మెగా హెల్త్ క్యాంప్ : కమిషనర్ రామదుర్గ రెడ్డి

**హాలియా ఆగష్టు 20( జనం సాక్షి)**
వందరోజుల ప్రణాళికలో భాగంగా హాలియా పురపాలక సంఘంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు కమిషనర్ రామ దుర్గా రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత గురించి పారిశుద్ధ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ గారు, మెడికల్ స్టాఫ్ పాల్గొని పారిశుద్ధ్య కార్మికులు,మెప్మా రిసోర్స్ పర్సన్లు, స్టాఫ్ కు వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ దుర్గా రెడ్డి గారు,%టీపీజ% పద్మ గారు,మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## నూతనంగా ఎమ్మార్పీఎస్ , ఎమ్మార్పీఎస్ మండల కమిటీలు ఎన్నిక

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలంలో నూతనంగా ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మార్పీఎస్ మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల కమిటీని మరియు.ఎమ్మార్పీఎస్ మండల కమిటీలను ఎన్నుకోవటానికి వచ్చిన సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ,జిల్లా కో ఇన్చార్జ్ ఏపూరి రాజు మాదిగ రావడం జరిగింది,వీరి సమీక్షంలో చింతలపాలెం మండలంలో అన్ని గ్రామశాఖల అధ్యక్షులతో ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. చింతలపాలెం మండలానికి నూతనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా గొల్లపూడి రాజేష్ మాదిగ ని ఎన్నుకోవడం జరిగింది మరియుఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా పెద్ద పొంగు శ్రీను మాదిగ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికను అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు సంతోషం వ్యక్తం చేశారు.





## సీజన్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డి ఎం హెచ్ ఓ డాక్టర్ మనోహర్**

**రామన్నపేట, ఆగష్టు 20 (జనంసాక్షి):**
వానాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ మనోహర్ సూచించారు. మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో బుధవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి సందర్శించి గ్రామ ప్రజలతో ముఖాముఖి సంభాషించి విలువైన సమాచారము, సూచనలు అంద జేశారు. ఇళ్లల్లో ఎవరికి వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ క్యాంపులో ఎంఎల్ హెచ్ పి శాలిని, ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, విజయ, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు కైవసం

నల్లగొండ జిల్లా దేవరకొండ మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం లో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయురాళ్లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ప్రిన్సిపల్ అయేషా జబీన్ ఉపాధ్యాయులు నయీమ్ మున్నిసాలు మంగళవారం ఎస్సీ డెవలప్మెంట్ ట్రైబల్ వెల్ఫేర్ మైనార్టీ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అవార్డులు బాధ్యతను మరింత పెంచాయని, ఈ పురస్కారం రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం,మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

జనం సాక్షి @ దేవరకొండ

# సేవా రత్న అవార్డు పొందిన కే ఎల్ ఎన్ ప్రసాద్

**కోదాడ, ఆగష్టు 20( జనం సాక్షి):**
గత 30 సంవత్సరాల నుండి ఎన్నో రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు ఉన్నత విద్య ప్రోత్సాహం, అన్నదాన కార్యక్రమాలు, ఎన్నో విశిష్ట సేవలందించినందుకు గాను కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మరియు రాజకీయ నాయకులు కే ఎల్ ఎన్ ప్రసాదు కు సేవా రత్న అవార్డుకి ఎంపికయ్యారు. విశ్వ జనని పౌండేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో సేవ పురస్కారాల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ ప్రసాద్ కు సేవా రత్న అవార్డు , ప్రశంస పత్రాన్ని, మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు జబర్దస్త్ అప్పారావు, టీవీ నటుడు అశోక్ కుమార్, బాలాజీ. రాగిణి. ఫౌండర్ వ్యవస్థాపకులు బొగ్గవరపు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు న్యాయవాదులు కె.ఎల్ ఎన్. కు పలువురు అభినందనలు తెలిపారు.



# ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**తుంగతుర్తి ఆగస్టు 20 (జనంసాక్షి)**
భారతదేశాన్ని ఐటి రంగంలో విశేష కృషి చేసి ప్రపంచంలో భారతదేశాన్ని ప్రముఖ స్థానంలో నిలిపిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి. విద్య టెలికాం రక్షణ వాణిజ్య రంగాలలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టాడని అన్నారు ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నటువంటి రాజీవ్ గాంధీ 1984 లో 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించారు అని అన్నారు.టెలి కమ్యూనికేషన్ టెక్నాలజీ ని మరింత మెరుగు పరచి భవిష్యత్తు తరాల కోసం టెలిఫోన్ ని గ్రామా స్థాయికి తీసుకెళ్ళారు అని అన్నారు ఈరోజు మన దేశం 4జి టెక్నాలజీ వాడుతున్నాము అంటే... దీనికి కృషి చేసింది రాజీవ్ గాంధీ కారణమన్నారు.విద్యా విధానాన్ని మెరుగు చేసి దెన వ్యాప్తంగా ప్రతి మండలములో మరియు గ్రామాలలో పాఠశాలలు నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.18 ఏళ్లకే భారత పౌరులకు ఓటు హక్కు కల్పించి భారతదేశ సైన్యాన్ని ప్రపంచ దేశాలకు దీటుగా మరింత శక్తివంతం గా మార్చారు అని అన్నారు



అనంతరం. ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, రామాలయం గుడి చైర్మన్ ఏనగందుల సంజీవ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కలకోట్ల మల్లేష్, ఆకారపు ముత్తిలింగం, మిరియాల శ్రీను, కొమ్ము దేవదానం తదితరులు పాల్గొన్నారు.



## సాయి బాలాజీ హాస్పిటల్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి..

**తుంగతుర్తి ఆగస్టు 20 (జనం సాక్షి)**
అబార్షన్ వికటించి మహిళ మృతి కి కారణమైన మండల కేంద్రంలోని సాయి బాలాజీ హాస్పిటల్ ను బుధవారం జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య బృందం తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ఆర్ఎంపి వైద్యుడు బండి శ్రీనివాస్ ఆపరేషన్ కోసం వాడుతున్న యాంటీబయాటిక్ మందులను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. హాస్పిటల్ లోని వార్డు గదులను మెడికల్ షాప్ ను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అతని గదిలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ డాక్టర్ల స్టాంప్స్ లు కన్సల్టెన్సీల డాక్టర్ల పేరుతో గల ఐడి కార్డ్ లను. లెటర్ ప్యాడ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు నిబంధనలు అతిక్రమించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు. మృతి కారకుడైన వారిపై పోలీసు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు ఆయన వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ. డాక్టర్ నజియా. డాక్టర్ జి చంద్రశేఖర్. రావుల పెల్లి ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల పెండింగ్ పారితోషకాలను విడుదల చేయాలి

## సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్

**వేములపల్లి ఆగస్టు 20 (జనంసాక్షి):**
పెండింగ్ లో ఉన్న ఆశ వర్కర్ల పారితోషికాలను వెంటనే విడుదల చేయాలని మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా గ్రామాలలోని పేద మధ్యతరగతి ప్రజలకు అందు బాటులో ఉంటూ ఆరోగ్య సేవలను అందిస్తూ అనేక వ్యాధులను గుర్తిస్తూ అంటూ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొనుటకు ప్రజలకు ప్రజలను చైతన్యం చేసి అనేక సేవలు చేస్తున్న ఆశవర్కర్ల పై పాలకులు సవతి తల్లిప్రేమను చూపుతున్నా రన్నారు. పాలకులు,ప్రభుత్వాలు మారుతున్న ప్పటికీ వీరి బ్రతుకులు మాత్రం మారే పరిస్థితి లేదన్నారు.ఎన్నికల ముందు ఎన్నో రకాల హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన పాలకులు ఆశాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ,కనీస వేతన చట్టం ప్రకారం కనీసం నెలకు రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నో రకాల పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పాలకులు దున్నపోతు మీద వాన కురిసి నట్లు ప్రవర్తిస్తున్నా ౦న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు గద్దె మీద కూర్చొని సుద్దులు చెప్పుడు కాకుండావఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రమోట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం మండల వైద్యాధికారి కి వినతిపత్రం అందజేశారు .



**ఆశ వర్కర్ల నూతన కార్యవర్గం ఎన్నిక**
వేములపల్లి మండల ఆశావర్కర్ల సంఘం నూతన కమిటీ అధ్యక్షురాలుగా పుట్టల రాధిక ,కార్యదర్శిగా చెవుల దేవకమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న ,డివైఎఫ్ఐ నాయకులు వడ్డేగాని సైదులుగౌడ్ ,ఆశ మండల అధ్యక్షురాలు పుట్టల రాధిక కార్యదర్శి చెవుల దేవకమ్మ రజిత సుజాత విగ్నేశ్వరి రేణుక ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 24న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ లో గల పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ భవనంలో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలోపద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్, నిర్వాహకులు చలమల్ల వెంకటరమణ, మద్దూరి సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పద్మశాలి వధూ వరులు, వారి కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని పరిచయం ఏర్పర చుకునేందుకు అద్భుతమైన అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రిజిస్ట్రేషన్ ఫీజు 300 రూపాయలని తెలిపారు. ఈ నెల 22లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు.వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఈ నెల 24న ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న వధూవరుల కుటుంబానికి భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు చలమల్ల వెంకటరమణ సెల్ నెంబర్ 9010144800, మద్దూరి సుధాకర్ సెల్ నెంబర్ 8074534928 ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సాయం చెక్కు పంపిణీ

**మాద్గులపల్లి ఆగస్టు 20 (జనంసాక్షి):**
ముఖ్యమంత్రి సహా నిధి పథకం పేదలకు వరం అని మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు యాదవ్ అన్నారు, మండలంలోని పాములపహాడ్ గ్రామా నికి చెందిన కుర్రి కృపమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది. ప్రభుత్వ ఆర్థిక సాయం కోసం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. తెలంగాణ శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కృపమ్మ కు రూ .30,000 మంజూరు కావడం జరిగింది. బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారుకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామ పంచాయ తీ భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ఎస్ సుదర్శన్ తెలిపారు. బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన, దోమల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ , పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనం సాక్షి @ దేవరకొండ

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
రూబీ కాన్ సంస్థ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్రోల్మెంట్ చేసుకున్న విద్యార్థులకు శిక్షకులు కె.శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, కృష్ణ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎన్రోల్మెంట్ చేసుకున్న విద్యార్థులకు 20 రోజులపాటు రూబీ కాన్ సంస్థ శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కార్పొరేటర్

## డివిజన్ ప్రజలపై దృష్టి లేకుండా..రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై దృష్టి పెట్టిన కార్పొరేటర్

## సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్న 44 వ డివిజన్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, వ్యాపార రంగంపై 44 వ డివిజన్ కార్పొరేటర్ దృష్టి పెట్టారని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు. సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 44 వ డివిజన్ డాల్ఫిన్ ల్యాబ్ , పాత సీపీఎం ఆఫీస్, బాలాజీ నగర్ ప్రాంతంలో టూ టౌన్ బృందం డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి విషయంలో తీవ్రంగా నిర్లక్ష్యం ధోరణి తో కార్పొరేటర్ వ్యవహార శైలి వుంది అని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా చిన్న వర్షాలకు సీపీఎం పాత ఆఫీస్ ఏరియాలో మురుగు నీరు బయటకు వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతుంటే కనీసం సరియైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో కార్పొరేటర్ పూర్తి స్థాయిలో విఫలం అయ్యారని ఆరోపించారు. 10 సంవత్సరాలుగా పదవి లో వుండి డాల్ఫిన్ ల్యాబ్ ఏరియాలో నూతన సైడ్ డ్రైనేజీ కూడా కట్టించ లేదు అని విమర్శించారు. బాలాజీ నగర్ ప్రాంతంలో పెద్ద ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు వున్నాయి అని వాటి నుంచి వ్యర్థ పదార్థాలు డ్రైనేజీ లో కలవకుండా తగిన ప్రణాళిక కార్పొరేటర్ చేయలేక పోయారు అని ఆరోపించారు. ఆనాటి కాలంలో అప్పుడు వున్న పరిస్థితిలో డ్రైనేజీ నిర్మాణం చేశారు అని, కానీ నేడు బాలాజీ నగర్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినా నూతన డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి కోసం కార్పొరేటర్ దృష్టి పెట్టడం లేదు అని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగి తేలి ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తే ఆ డివిజన్ ప్రజలు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. రాబోయే కాలంలో 44 వ డివిజన్ ప్రజా సమస్యలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు



చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నాగరాజు, మచ్చా సూర్యం, డి వీరబాబు, సిహెచ్. భద్రం, సుభాష్, షేక్ షఫీ, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# వానొస్తే.. బురదవుతది

## ఇది చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం

**చంద్రుగొండ,ఆగస్టు 20 (జనంసాక్షి):**
చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుమారు 400 పైగా విద్యార్థులు చదువుతున్నారు. వాన నీరు నిలవకుండా బురద కాకుండా పాఠశాల ప్రాంగణంలో అనేక చర్యలు చేపట్టిన అవి ఇంజనీర్ల వైఫల్యంతో మళ్లీ కథ మొదటికే వచ్చింది. పాఠశాలలో నీరు నిలవకుండా డ్రైనేజీ ఏర్పాటు చేసి ఆ నీరు డ్రైనేజీ ద్వారా వెళ్లేందుకు చర్యలు చేపట్టినా ఇటీవల కురిసిన వర్షాలతో ప్రాంగణమంతా బురదమయంగా మారి పిల్లలు పాఠశాల తరగతి గదిలో వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు కిందపడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఉపాధ్యాయుల సైతం బురదలో పడ్డారంటే పరిస్థితి ఆలోచించండి. దీనికల్లా నీరు నిలవకుండా ప్రాంగణం బురద కాకుండా ఉండాలంటే పాఠశాల గేటు నుంచి డ్రైనేజీ వరకు ఏటవాలుగా మట్టిని పర్వాల్సి ఉంటుంది. పాఠశాలలపై అభివృద్ధి పై తగు చర్యలు తీసుకుంటున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ మరొక్క మారు పాఠశాలపై దృష్టి సారిస్తే చాలు అంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తుంది

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తి ఆగస్టు 20 (జనం సాక్షి)
కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల ప్రభుత్వమని పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూర్పు గూడ గ్రామంలోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించారు ఈ మేరకు వారు మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కలను నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం దశలవారీగా నెరవేరుస్తుందని ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేత మైనప్పుడే కుటుంబాలు బాగుంటాయని అన్నారు. రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ బేస్మెంట్ కట్టుకున్న వారికి లక్ష రూపాయలు,లెంటల్ లెవెల్ వరకు నిర్మించుకున్న వారికి మరో లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు ఈ విధంగా మొత్తంగా ప్రతి ఇంటికి ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక, ఎలాంటి కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందన్నారు. ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, కార్యదర్శి నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను, పోలేపాక రామచంద్రు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని సుధాకర్, మాజీ సర్పంచ్ తొట్ల శ్రీను, మాజీ ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్, లింగంపల్లి హనుమంతు, లింగంపల్లి శ్రీను, గుండగాని రమేష్, దాసరి మధు, గోపీచంద్,లక్ష్మీ నర్సు, అవిలయ్య, కొమిరెల్లి, వెంకన్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

## రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు

**మునగాల, ఆగష్టు 20(జనంసాక్షి):**
అకాల వర్షాలకు వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను నియమించి పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి ఎకరానికి 30వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వ్యవసాయానికి యూరియా సమస్యను సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రైతులకు నష్టం కలిగించే విధంగా ఉన్నదని అన్నారు. అధికారులు ఒకపక్క యూరియాకు ఎలాంటి కొరత లేదని ప్రకటిస్తున్నా మరో పక్క రైతులు యూరియా కొరకు ధర్నా చేస్తున్నరన్నారు. పార్లమెంటులో కూడా పార్లమెంటు సభ్యులు యూరియా కొరకు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను సరియైన సమయంలో అందించకపోతే రైతులు నష్టపోతారన్నారు. కేంద్ర ప్రభుత్వ%శీ% ఈ వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెప్పి, కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే భాగంగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం సరియైన మార్గంలో వ్యవహరిస్తూ రైతు సంఘాన్ని అఖిలపక్షాల కమిటీలను సమావేశపరిచి కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల మీద సమీకరించి రైతులకు కావాల్సిన యూరియా ఎరువుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య, మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బి. కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ఎం వెంకటాద్రి, జి. వినోద్, ఎస్. నాగరాజు, కిన్నెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉపాధ్యాయునికి డాక్టరేట్





**చంద్రుగొండ,ఆగస్టు 20(జనంసాక్షి):**
చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక పనిచేస్తున్న చెన్ను సురేష్ బాబుకి ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పొందారు. మంగళవారం స్నాతకోత్సవ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ నారాయణ వైస్ ఛాన్సలర్ కుమార మంగళం చేతులమీదుగా గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. సమాచార, కమ్యూనికేషన్ సాంకేతికత గణిత విభాగంలో విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడానికి నేర్చుకోవడానికి కంప్యూటర్లు మొబైల్ ఫోన్లు ఇంటర్నెట్ యాప్లు సాఫ్ట్వేర్లు సరైన విధానంలో ఉపయోగించడం ద్వారా గణితంలో మంచి పట్టు సాధించవచ్చు అని తెలుపుతూ చేసిన విభాగంలో ఆయనకు డాక్టరేట్ లభించటం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దక్కిన గౌరవమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఏ వాజీదు,సహ ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

# యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

❑ సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల, ఆగస్టు 20(జనంసాక్షి):** జిల్లాలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నా, యూరియా కొరతతో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నా సకాలంలో అవసరమైన మేరకు రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు విఫలమయ్యారని, ముందు గానే వర్షాలు పడి ఆయా ప్రాజెక్టులు చెరువులు కుంటలు నిండి రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టినా ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేక పోవడం, సరైన సమయానికి అవసరమైన మేరకు నిల్వ చేయక పోవడం బాధాకరం అని మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ విమర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొసైటీల్లో ఒక బస్తా యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, డీలర్లు యూరియాపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అధికారులు సొసైటీల్లో రైతులకు సరిపడా యూరియాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఊరిలో రెండు మూడు బెల్ట్ షాపులు ఉన్నాయి కానీ, రైతులకు మాత్రం మూడు నాలుగు గ్రామాల వారికి వారి పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉన్న కేంద్రంలో మాత్రమే ఏర్పాటు చేయడం బాధాకరం అని, మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ రైతుల ఇబ్బందులు తొలగింపుపై




లేకపోవడం కడు విచారకరం అని, తక్షణమే ప్రభుత్వం సంబంధిత అధికారులు అవసరమైన మేరకు ప్రతి గ్రామానికి యూరియా సప్లై చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.

### రైతులకి యూరియా సరఫరా చేయడంలో

# ప్రభుత్వం విఫలం

## మట్టి పల్లి వెంకట్ బిఆర్ఎస్ నాయకులు

**తుంగతుర్తి ఆగస్టు 19 (జనంసాక్షి):** రైతులకి యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని టిఆర్ఎస్ నాయకులు మట్టిపల్లి వెంకట్ అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేసి వ్యవసాయ పనులు చేసుకుంటుంటే ప్రభుత్వం మాత్రం రైతులకు యూరియా అందించక పోవడం సిగ్గు చేటు అని వారు అన్నారు. రైతులు యూరియా కోసం చెరువుల షాపుల వద్ద బారులు తీరుతున్నారు అని అన్నారు. సకాలం లో ఎరువులు అందుబాటులో లేకపోతే పంటలు దిగుబడి తగ్గుతుందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రభుత్వం రైతులకి కావాల్సినంత యూరియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.





# గాలి రమేష్ నాయుడు ఆశయాలు మరువలేనివి

## జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగాల, ఆగస్టు 20(జనంసాక్షి):** దివంగత కాంగ్రెస్ నాయకులు గాలి రమేష్ నాయుడు 36వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని ముకుందాపురం శివారులో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం పండ్లు బెడ్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కోదాడకు చెందిన దివంగత కాంగ్రెస్ నాయకులు గాలి రమేష్ నాయుడు 36వ వర్ధంతి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనాథలకు వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, గాలి రమేష్ నాయుడు విద్యార్థి దశ నుంచే నలుగురికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకొని సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే వారని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు. పోలంపల్లి సుధాకర్ గౌడ్, బీసీ నాయకులు బొలిశెట్టి సురేష్, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ నాయకులు వెలగపూడి శివరామ ప్రసాద్ అనారోగ్యంతో మృతి

**మధిర, ఆగస్టు 20 జనంసాక్షి:** మండల పరిధిలో సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ మార్క్ ఫై డైరెక్టర్ టీడీపిలో అనేక పదవులు చేపట్టిన సీనియర్ నేత వెలగపూడి శివరాం ప్రసాద్ బుధవారం ఉదయం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. వెలగపూడి శివరామ ప్రసాద్ మృతి పట్ల ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. ఆయన భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ పతాకం కప్పి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తీవ్ర సానుభూతి వ్యక్తం చేసారు. టిడిపికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నివాళి ఘటించిన వారిలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మదిర పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, టిడిపి లీగల్ సెల్ చైర్మన్ నంబూరి జనార్ధనరావు, జిల్లా టిడిపి నాయకులు లింగాల రామకోటి, సిరిపురం గ్రామ శాఖ బాధ్యులు రవి, వనమా వెంకట్ మాదల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇది కాంగ్రెస్ పార్టీ విజయం

❍ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి

**మునగాల, ఆగస్టు 20 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంకు 62వేల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం కేటాయించడం పట్ల మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి హర్ష వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ విజయమేనని పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన పత్రిక ద్వారా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంకు కేటాయించాల్సిన వాటా ప్రకారం యూరియా కేటాయించకపోవడంతో గత రెండు రోజులుగా దేశ పార్లమెంట్ ఆవరణంలో తెలంగాణ రాష్ట్రంకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఏఐసిసి అగ్ర నాయకురాలు పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ తక్షణమే యూరియా కేటాయించాలని చేస్తున్న నిరసనకు దిగివచ్చి 62వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు అంగీకరిస్తున్నట్లు కేంద్ర స్పష్టం చేసిందని, వారం రోజుల్లో యూరియా తెలంగాణకు సరఫరా కానున్నదని, ఇది కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీల విజయం అని, నాటి నుండి నేటి వరకు రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు స్పష్టం చేశారు.



# దేశ సమైక్యత,సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ

**మధిర, ఆగస్టు 20 జనంసాక్షి:** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి బీజం వేసిన దార్శనిక నాయకుడి నాయకత్వంలో భారతదేశం సాంకేతిక పరిజ్ఞానంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. టెలికాం విప్లవం ద్వారా గ్రామీణ భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు. కంప్యూటరీకరణను ప్రోత్సహించి భారతదేశాన్ని సమాచార యుగంలోకి నడిపించారని ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, స్థానిక స్వపరిపాలనకు ఊతమిచ్చారన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి యువతకు కొత్త అవకాశాలు సృష్టించడం తో పాటు మహిళా



సాధికారత కోసం ఆయన చేసిన కృషి సమాజంలో సానుకూల మార్పులు తెచ్చిందని ఆయన చెప్పారు. రాజీవ్ గాంధీ దేశ సేవ కోసం చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ,పత్తేపరపు సంగయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బందారు నరసింహారావు, బోల్లెద్దు రాజేంద్ర, మైలవరపు చక్రి, నూర్ మొహమ్మద్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహీం, ఊట్ల రాంబాబు, SVV నాయుడు, తన్నీరు రామకృష్ణ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర నాగరాజు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి @ జనంసాక్షి

# రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారత రూపకర్త ఐటీ విప్లవ పితామహుడు భారతదేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని అయన ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అన గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ ఆశయాల మేరకు యువతను అన్ని రంగాల్లో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రజాప్రభుత్వం తలపెట్టిందని అందులో భాగంగానే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక ఆర్థిక వ్యవసాయ విద్య వైద్య ఆరోగ్య వాణిజ్య వ్యాపార రంగాలలో ముందుకు తీసుకెళ్లడం కోసం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, రమావత్ రవి నాయక్, మాడుగుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కొడిదల వెంకటయ్య, బొడిగె శంకర్ గౌడ్, కోట్ల జగదీష్ పటేల్, ఎండి నజీర్ మౌలానా, చిలువేరు నందీశ్వర్, బూడిద రమేష్, బక్కులు, అందుకుల లింగయ్య, కొర్ర నాగరాజు, ఇస్లావత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వీరాభిమాని మృతి..

**గుండెపోటుతో మృతి చెందిన జొన్నలగడ్డ నాగేశ్వరరావు .**

**పార్టీలకు అతీతంగా నాగేశ్వరావు మృతికి నివాళులు అర్పించిన నాయకులు...**

**ఘనంగా అంతిమయాత్ర నిర్వహించిన ఖానాపురం టిడిపి నాయకులు కార్యకర్తలు..**



కోదాడ,ఆగస్టు20( జనం సాక్షి) : రాగూర్ సినిమాలో ప్రకాష్ రాజ్ అన్నట్టుగా తెలుగు ప్రజలు ఎవరని అంతగా అభిమానించరు... అభిమానిస్తే గుండెల్లో పెట్టుకొని, చచ్చేంత వరకు వరకు వదిలిపెట్టరు అనేది అక్షర సత్యం.. ఒక వ్యక్తిని ఆరాధిస్తే అభిమానిస్తే ఏ విధంగా ఉంటుందో అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ నాగేశ్వరరావును ఉదాహరణగా చెప్పవచ్చు. ఊహ తెలిసిన నాటినుండి ఎన్టీఆర్ వీర అభిమానిగా జీవించిన జొన్నలగడ్డ నాగేశ్వరరావు బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల అనంతగిరి మండలంతో పాటు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి అభిమానులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్కు అభిమానిగా ఉంటూ ఆయన పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు గడచిన 30 ఏళ్లుగా ప్రతి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామం మొత్తం సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. పార్టీకి ఆయన విస్తృతమైన సేవను అందించారే కానీ ఏనాడు పార్టీ నుంచి సహాయం అడిగినవాడు కాదనీ, మంచి మనిషిని కోల్పోవడం బాధాకరమని గ్రామస్తులు పేర్కొన్నారు... నాగేశ్వరరావు అంతిమయాత్రను ఖానాపురం టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయనకు ఘనమైన నివాళిని అర్పించారు.

# భూ సర్వే యందు రైతులు సకాలంలో హాజరు కావాలి..!

**- 535 సర్వే నెంబర్లలో అనర్హులకు చోటు లేదు**

**- పి.ఏ.పల్లి తహసిల్దార్ జయశ్రీ**



**పి.ఏ.పల్లి,ఆగష్టు 20(జనంసాక్షి)**

పి.ఏ.పల్లి మండలం రాంపురం గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 535 లో సాగు చేసుకుంటున్న రైతులు వారి యొక్క భూమి దగ్గరికి ఆధారాలతో సహ ఆగస్టు,21 గురువారం నాడు సకాలంలో హాజరు కావాలని పి.ఏ.పల్లి తహసిల్దార్ జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్ అమలు నుండి 535 సర్వే నెంబరు ఓల్డ్ లో ఉన్నదని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన భూభారతి చట్టం వచ్చిన తర్వాత అర్హులైన రైతులు మరియు భూమి కలిగిన రైతులు నేడు సర్వే ఉన్నందున సకాలంలో రైతులు హాజరు కావాలని ఆమె కోరారు.అనర్హులకు చోటు లేదని భూమి కబ్జాలో ఉన్న రైతులకే పక్క పట్టాలు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని,అదేవిధంగా రైతులు భూ సమస్యలను పరిష్కరించుకొనుటకు ఇది మంచి అవకాశం అని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**గుడిపల్లి,ఆగస్టు 20,(జనంసాక్షి)**

గుడిపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్గూరి వల్లపు రెడ్డి తన స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంగళవారం పంపిణీ చేశారు.ఇటీవల అనారోగ్య కారణంతో మరణించిన కన్నెబోయిన వెంకటేశ్వర్లు కుటుంబానికి 22,500 రూపాయల చెక్కును వాళ్ళ కుటుంబ సభ్యులు కన్నెబోయిన వెంకటమ్మకి అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాజీవ్ గాంధీ వల్లే దేశంలో సాంకేతిక విప్లవం

**ఆయన కృషితోనే ఐటీ, టెలికాం రంగాల అభివృద్ధి**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ ఆధ్వర్యంలో జమ్మిగడ్డలో రాజీవ్ విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారన్నారు.ఆయన స్ఫూర్తితో మళ్లీ దేశ సమగ్రతను కాపాడేందుకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదే అన్నారు.

## దేశాన్ని సన్మార్గంలో నడిపించిన ఘనుడు రాజీవ్ గాంధీ

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి**



**మునగాల, ఆగస్టు 20(జనంసాక్షి):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళు లర్పించి పుష్పాంజలి ఘటించారు. భారతదేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి, విద్య, టెలికాం, రక్షణ, వాణిజ్య, సంస్కరణలు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మట్టయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఈదారావు, శంకర్, గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, రషీద్, గంధం సైదులు, శెట్టి గిరి, శర్మ , మండవ శ్రీను, పసుపులేటి గోపి, దొంగరి అప్పారావులు పాల్గొన్నారు.



# పెండింగ్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థుల భారీ ర్యాలీ**

**రాజస్వ మండల అధికారికి వినతి పత్రం**

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**

దేవరకొండ, ఆగస్టు 20 (జనం సాక్షి)

8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి 8500 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్లను తక్షణమే ప్రభుత్వ%శ% విడుదల చేయాలని విద్యార్థులతో ర్యాలీగా బయలుదేరి రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించి ఆర్డీఓ రమణారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పీజీ,డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ,ఇంటర్మీడియట్, వృత్తి విద్యా కోర్స్ విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు ప్రవేట్ కళాశాల యజమాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ నిమ్మకు నీరు ఎత్తిన విధముగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చొక్కేటి భాస్కరాచారి , వరికుప్పల శ్రీను ఆర్మీ, పున్న వెంకటేష్ నేత , రెడ్డి కోటేష్ ,ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు, విద్యార్థిని, విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఎవడబ్బ సొత్తు కాదు..

○ అర్హులని గాలికి వదిలేసి అనర్హులకు ఇల్లు ఇస్తారా..
○ ఒక్క కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఓట్లు వేస్తేనే గెలిచారా
○ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

**చింతకాని, ఆగష్టు 20 (జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన దేవసాని వీర కృష్ణ సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంతాప సభకు కాటబత్తిని వీరబాబు అధ్యక్షత వహించారు. నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో ఏం జరుగుతుందో కూడ తెలుసుకోలేనంత దౌర్భాగ్యమైన స్థితిలో ఈ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఉన్నాడని అన్నారు. మండలంలో పాతర్లపాడు నాగలవంచ గ్రామంలో 10 ఎకరాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిరుపేదలైన వికలాంగురాలు మహిళకు ఇల్లు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఇందిరమ్మ కమిటీల వల్ల అర్హులు ఎవరు అనర్హులు ఎవరు? తెలుసుకోకుండా తమ పార్టీ అని చెప్తేనే కండువా కప్పుకుంటేనే ఇల్లు ఇస్తామన్నా దుర్మార్గమైన పరిస్థితులు ఇక్కడ నెలకొనడం దురదృష్టకరమన్నారు. ఒక్క కాంగ్రెస్ పార్టీ వారు ఓట్లు వేస్తే అధికారంలోకి రాలేదని కమ్యూనిస్టులు పార్టీల ప్రోత్బలంతోనే అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఈరోజు కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీలకు అధికారాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులను పక్కన పెట్టి అధికారం తమ చేతుల్లో కీలుబొమ్మలాగా చక్రం తిప్పుతూ నిరుపేదలైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు ఈ రాష్ట్రం దుర దృష్టకరంగా ఏర్పడిం దన్నారు. అనంతరం గుండె పోటుతో మృతి చెందిన దేవసాని వీర కృష్ణ నిజాయితీకి నిదర్శనం నిలువెత్తు రూపంగా ఈ పాతర్లపాడు గ్రామంలో మొదటిసారిగా 2011లో పార్టీ సభ్యత్వం తీసుకొని అప్పటినుండి ఇప్పటివరకు పార్టీ జెండా వీడకుండా గ్రామంలో పార్టీ కార్యకలాపాలలో ముందుండి పార్టీని బలోపేతం చేసే దానిలో కీలక పాత్ర పోషించాడని అలాంటి గొప్ప కార్యకర్తను కోల్పోవడం పార్టీకి ఎంతో తీరంలోటుగా భావిస్తున్నామన్నారు దేవసాని వీర కృష్ణ లాగా ప్రతి ఒక్క కార్యకర్త ఆచరిస్తూ అనుసరిస్తూ గ్రామంలో పార్టీకి చేయూతను అందించాలని వారు కోరారు వారి కుటుంబానికి ఎప్పుడు ఎల్లవేళలా సిపిఎం పార్టీ అండదండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు సామినేని రామారావు మునికుంట్ల సుబ్బారావు. మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచ బంటి రాము వత్సవాయి జానకి రాములు బల్లి వీరయ్య తోటకూరి వెంకట నరసయ్య ఆలస్యం రవి దొడ్డ చంద్రరావు గడ్డం కోటేశ్వరరావు టిఆర్ఎస్ నాయకులు సామినేని అప్పారావు తాళ్లూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు .



## రహదారి విస్తరణ కోసం ఎమ్మెల్యేకు వినతి

**హాలియా ఆగస్టు 20 జనంసాక్షి**
మండలంలోని యాచారం నుండి కొత్తలూరు ప్రధాన రహదారి పంచాయతీరాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖకు బదిలీ చేస్తూ రహదారి విస్తరణ చేపట్టాలని కోరుతూ పతంజలి ఫుడ్స్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ యాచారం గ్రామంలో సుమారు 22 ఎకరాల్లో గంటకు 15 మెట్రిక్ టన్నుల ఆయిల్ ను ఉత్పత్తి చేసే పతంజలి ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ (ఎఫ్ ఎఫ్ బి)యూనిట్ ను నిర్మించేందుకు కంపెనీ సంకల్పించిందని తెలిపారు. కాగా ఇట్టి కంపెనీ ద్వారా వాణిజ్య వ్యాపార కార్యక్రమాలు సాగించేందుకు భారీ వాహనాలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే కొత్తలూరు యాచారం గ్రామాల పరిసరాల్లో 12500 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటలు సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. 2026 సెప్టెంబర్ నాటికి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే జైవీర్ వెంటనే రహదారిని 23 అడుగుల మేర విస్తరించినందుకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలెక్టర్ ఇలా త్రిపాటికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కంపెనీ డిజీఎం బొల్లం యాదగిరి ప్లాంటేషన్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి పలువురు ప్రతినిధులు ఉన్నారు.



## ఆత్మకూరు (ఎస్ ) నూతన ప్రాథమిక పాఠశాల ప్రారంభం

**ఆత్మకూరు (ఎస్ )జనంసాక్షి**
మండల పరిధిలోని పాతర్ల పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని పాతర్ల పహాడ్ స్టేజి సమీపంలో ఉన్న విజయనగర్ కాలనీ లో బుధవారం నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సెక్టోరియల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ తహసిల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీవో హసీం, ఎంఈఓ ధారాసింగ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో క్వాలిఫైడ్ టీచర్స్ తో బోధన జరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల పంపించి నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పాఠశాలను పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులపై కాపాడవలసిన బాధ్యత ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ గౌడ్ , వాసుదేవరెడ్డి అంజయ్య, లింగయ్య,జ్యోతి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

○18వార్డులో మొక్కలు పంపిణీ ○ ఎండి.అజీజ్ పాషా



**హుజూర్ నగర్, ఆగస్టు 20 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచి వాటిని సంరక్షించాలని టి పి సి సి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య లు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని18 వార్డు లో మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఇంటికొక మొక్కని నాటి భవిష్యత్తు తరాలకి నీడనందిస్తూ... పర్యావరణాన్ని కాపాడుకోవాలని, దీనిలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, బెల్లంకొండ వెంకట్ నారాయణ, ఇట్టి మల్ల బెంజిమెన్, కోలపూడి యోహన్, పి.రామ్మూర్తి, కొత్తూరు క్రాంత్ కుమార్,గుండా శ్రీనివాస్,18 వార్డు ఆఫీసర్ సుధారాణి, ఆర్పీ సుజాత, మల్లమ్మ నాగమణి, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## నవరాత్రులు అందరూ సంతోషంగా కలిసికట్టుగా జరుపుకోవాలి

**రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో గణేష్ ఉత్సవ సమితి సమావేశం అధ్యక్షులురత్నాపురం శ్రీశైలం**



భువనగిరి గణేష్ ఉత్సవ సమితి సమావేశం స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మాట్లాడుతూ భువనగిరిలో వినాయక నవరాత్రులు బుధవారం రోజు నుండి ప్రారంభం కాబోతున్నాయి. కాబట్టి ఈ సమావేశానికి విచ్చేసిన వివిధ మండపాల అధ్యక్షులకు మరియు నిర్వాహకులు నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలతో ఉండాలని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ గణనాథుడు నిమజ్జనం జరిగి మరుసటి రోజు మండపాల వద్ద కలక్షంలో ఉన్న బియ్యాన్ని స్వామివారికి నైవేద్యంగా సమర్పించి ప్రసాదం తీసుకునేంతవరకు మనమందరం బాధ్యతగా ఉండాలని ప్రత్యేకంగా నిర్వాహకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి గౌరవ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ మండప నిర్వాహకులు ప్రత్యేకంగా మద్యం,మాంసం లాంటి వాటికి దూరంగా ఉంటూ సాంప్రదాయబద్ధంగా భక్తి భావనలో నవరాత్రులు వినాయకుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జన శోభాయాత్రలో ఎక్కడ ఎలాంటి అపశృతి జరగకుండా జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ స్తంభాల వద్ద దూరంగా ఉంటూ వర్షాకాలంలో నిర్వహించే ఈ పండుగ మనమందరం పెద్ద ఎత్తున నిర్వహించుకుంటాం కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు కోశాధికారి పోగల రవీందర్ కాలేరు లక్ష్మణ్ ఉపాధ్యక్షులు రాజు కాలియా,నాగరాజు తాటూరి రాజ్ కుమార్ వాస నర్సింగ్ మహంకాళి సురేష్ కానుగంటి ప్రేమ్ కానుకుంట్ల రమేష్ సుర్వి మణికంఠ సాయికిరణ్ సాయి చరణ్ వివిధ భక్త భజన యూత్ అసోసియేషన్లు హనుమాన్ వాడ సరదా సిద్ధార్థ వీరాభిమన్యు రామ్ తడఖ శ్రీ మంజునాథ బజరంగ్ వ్యాసాల యూనిటీ యూత్ భారత్ యూత్ ఎస్ఎస్ఆర్ నేతాజీ ఉప్పలమ్మ గుడి సాయి యూత్ విగ్నేశ్వర వివిధ యువజన సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజ విలువలు పెంపొందించుకోవాలి

**హుజూర్ నగర్, ఆగస్టు 20 (జనంసాక్షి ):**
పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు హరిత ఫౌండేషన్ మై వాయిస్ వారిచే ఏర్పాటు చేయబడిన మండల స్థాయి డిబేటింగ్ పోటీలు మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి పి. లావణ్య, హరిత ఫౌండేషన్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజ విలువలు కూడా పెంపొందించుకోవాలని, అదేవిధంగా అత్యున్నత లక్ష్యం ఎంచుకొని చదువులో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో జెడ్పిహెచ్ఎస్ లింగగిరి విద్యార్థి యేశ్వంత్ ప్రథమ బహుమతి, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ హుజూర్నగర్ విద్యార్థిని జి. మౌనిక ద్వితీయ బహుమతి, జెడ్పిహెచ్ఎస్ కరకాయలగూడెం విద్యార్థిని యేశ్వేత తృతీయ బహుమతి గెలుచుకున్నారు. వారిని వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులను మేమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా హరిత ఫౌండేషన్ వారు బెస్ట్ టీచర్ గా గుర్తించిన ఆర్. అన్వేష్ స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్నగర్ వారిని కూడా శాలువా మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరిత ఫౌండేషన్ కు సంబంధించిన ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలి

- దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్
- లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకూడదు
- నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లను కేటాయించాం
- పేదలకు ఇల్లు అందించడం కన్నా.. సంతోషం మరొకటి లేదు
- అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలి



గుడిపల్లి,ఆగష్టు 20,(జనంసాక్షి)
గుడిపల్లి మండలంలోని భీమనపల్లి,కోదండపురం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో ఎవరైనా అనర్హులు ఉన్నారా అని శాసన సభ్యులు బాలునాయక్ ప్రశ్నించారు.
అధికారులు,నాయకులు ఎంతటి వారైనా ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని,ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం విభిన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది అని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో దేవరకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని,ఆవిధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు,మాజీ ఎంపిపీ తేర సత్యనారాయణ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,భీమనపల్లి మాజీ ఎంపిటిసి ఎల్గూరి మధుసూదన్ రెడ్డి,గుడిపల్లి మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,వడ్డపల్లి చంద్రారెడ్డి,బోయ సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ,శ్రీకాంత్ యాదవ్,జయంత్ రెడ్డి,బాలకృష్ణ చౌహాన్,గోపాల్,రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహ అమ్మకందారులు
## భద్రతా ప్రమాణాలు పాటించాలి
## - ట్రాన్స్కో డీఈ

**బూర్గంపహాడ్ ఆగష్టు 20 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- గణేష్ విగ్రహాల అమ్మకందారుల ప్రదేశాల్లో విద్యుత్ లైన్లు ఏమైనా ఉంటే భద్రతా ప్రమాణాలు పాటించాలని, విద్యుత్ సిబ్బందితో అందుబాటులో ఉండి జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్కో డీఈ జీవన్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాడకంలేని కేబుల్ తీగలను తొలగించాలని, కేబుల్ టీవీ ఆపరేటర్లకు ముందుగానే సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వదులుగా వేలాడుతున్న కేబుల్ వైర్లను తప్పనిసరిగా మూడు అడుగుల దూరం విద్యుత్ లైన్ల కింద బంచ్ చేసి కట్టాలని, ఈ పనులు సంబంధిత విద్యుత్ సిబ్బంది పర్యవేక్షణలో జరగాలన్నారు. గణేష్ నిమజ్జన మార్గంలో, నిమజ్జన ప్రదేశాల్లో వదులుగా ఉన్న లైన్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విద్యుత్ సిబ్బందితో సంప్రదింపుల్లో ఉండాలని, రాష్ట్రంలో గణేష్ విగ్రహాలను తీసుకువెళ్లే సమయంలో విద్యుత్ ఎ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేకంగా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. భద్రాచలం, బూర్గంపహాడ్, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల్లో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకూడదని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

# గుంతల రోడ్లకు మరమ్మతులు చేయండి మహాప్రభో

❑ శాశ్వత పరిష్కారం చూపాలి.. ❑ గుంతల రోడ్ల వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆందోళన..



**బూర్గంపహాడ్ ఆగష్టు 20 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక ప్రాంతమైన సారపాక మసీద్ రోడ్డు గ్యాస్ గోడౌన్ సమీపంలో రహదారి గుంతలమయంగా మారిందని, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం నుంచి సారపాక వరకు ప్రధాన రహదారి బీటీ రోడ్డు సైతం గుంతలమయంగా మారి వాహనదారులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సారపాకలో గుంతల రోడ్ల వద్ద నాయకులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్రెడ్డి, బీఆర్ఎస్ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీను లు మాట్లాడుతూ రహదారులన్నీ గుంతలమయంగా మారి వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరక ప్రాయంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. గుంతలు పడిన సమయంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో వర్షాలు పడితే చిత్తడిగా మారి నీళ్లు నిలిచి మళ్లీ రోడ్లు పాడవుతున్నాయని శాశ్వత పరిష్కారం చూపేలా ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు ప్రాణాపాయంగా మారినా అర్అంధ్బ అధికారులు, ఎమ్మెల్యే మొద్దు నిద్ర వహిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లు ఎక్కడా మరమ్మతులకు గురికాలేదని, ఒకవేళ గుంతలు పడ్డా అప్పటి ఎమ్మెల్యే హయాంలో మరమ్మతులు తక్షణమే చేపట్టి వాహనదారులు, ప్రజల సమస్య తీర్చారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే. సంబంధిత శాఖ అధికారులు కళ్లుతెరిచి తక్షణమే గుంతలు పడిన రహదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని, అవసరమైతే నిధులు మంజూరు చేసి కొత్తగా రోడ్లు వేయించాలని లేనిపక్షంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి ఏసోబు, బెజ్జంకి కనకాచారి, యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, పంగి సురేష్, కర్రి నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, బానోతు శ్రీను, గుల్ మహ్మద్, ఖాదర్, ఈశ్వరరావు, చట్టు ఆంజనేయులు, టిప్పు సుల్తాన్, దాసరి మోహనరావు, బండారు లక్ష్మీనారాయణ, ఆకుల పద్మ, అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తురకకాశ బూర్గంపహాడ్ మండల కమిటీ ఎన్నిక

**బూర్గంపహాడ్ ఆగష్టు 20 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల తురకకాశ నూతన కమిటీ ఎన్నిక ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బాదుషా ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. కమిటీ నూతన మండల అధ్యక్షునిగా ఎస్.మౌలానా, ఉపాధ్యక్షులుగా మైబు అలీ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఖాసీం, కోశాధికారిగా ఎస్ కె.వలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్.షారుక్లతో పాటు ముఖ్య సలహాదారులుగా ఎస్ కె. ఇస్మాయిల్, ఎస్ఓ వలీ, ఎస్ కె నాగుల్మీరా, ఎస్ కె ఖాసీం, ఎస్ బికారి, ఎస్టీ కరీం, ఎస్ కె హుస్సేన్, షేక్ ఖాసీం, ఎస్ఓ సైదాలను ఎన్నుకున్నారు.



# ఖమ్మం నివాసికి ఇస్రో ఛైర్మన్ తెలుగు విభాగ డాక్టరేట్ పట్టా

**ఖమ్మం, ఆగష్టు 20(జనం సాక్షి)**
ఖమ్మం ప్రాంతానికి చెందిన మహమ్మద్ నౌరీన్ కు తెలుగు విభాగంలో " ముస్లిం మైనార్టీ కథలు- సాంస్కృతిక అంశాల అధ్యయనం " అనే అంశంపై డా. నాళేశ్వరం శంకరం గారి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి %ాఖ% నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. హైదరాబాద్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, భారత దేశ ఇస్రో ఛైర్మన్ నారాయణ్ సమక్షంలో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. డాక్టరేట్ లభించిన సందర్భంగా డా.నౌరీన్ తనకు ఓయూ ద్వారా డాక్టర్ లభించినందుకు చాలా సంతోషంగా ఉందని, తన పరిశోధనకు పర్యవేక్షకులు నాళేశ్వరం శంకరం , భర్త, అత్త మామలు మరియు తల్లి తండ్రి ప్రోత్సాహం ఎంతో ఉందని తెలిపారు. ప్రస్తుతం డా. నౌరీన్ %u+ూఔ=ణజ ఔ% మెదక్ నందు తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. ఓయూ నుంచి డాక్టరేట్ అందుకున్నందుకు కళాశాల



ప్రిన్సిపల్ డా.కె.శిరీష, అధ్యాపక బృందం, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# విద్యా బోధనలో ఆదర్శంగా నిలుస్తున్న మాంటిస్సోరి పాఠశాల..

- క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన
- ఉపాధ్యాయులకు 12 నెలల జీతం ఇస్తున్న ఏకైక విద్యా సంస్థ.
- ప్రచారం లేకున్నా తగ్గని విద్యార్థుల సంఖ్య
- మానసిక ఉల్లాసాన్ని పెంచే ఆటలు నృత్యాలు




**మణుగూరు,ఆగస్టు 20 జనంసాక్షి):**
మణుగూరు ప్రాంతంలో విద్యారంగానికి కొత్త వెలుగులు నింపుతూ మాంటిస్సోరి సరికొత్త విద్యా విధానంతో ప్రగతిపథంలో దూసుకుపోతోంది. ఈ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పరిమిత బోధనే కాకుండా, జీవిత విలువలు, నైతికతలు, సృజనాత్మక ఆలోచనలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ప్రతీ సంవత్సరం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ విజయాలను అందుకుంటున్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి మేధస్సు, ఆసక్తి, ప్రతిభను గుర్తించి తగిన మార్గదర్శకత్వం చేస్తున్నారు. డిజిటల్ క్లాస్‌రూమ్స్, సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీ, క్రీడా మైదానాలు, విశాలమైన తరగతి గదులు వంటి సదుపాయాలు కల్పించడం వల్ల విద్యార్థులకు ప్రశాంతమైనా విద్యనభ్యసించడానికి ఎంతో దోహదపడుతోంది. పిల్లల కోసం ప్రత్యేకంగా సృజనాత్మక వర్క్‌షాప్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, ధ్యానం వంటి పాఠాలు కూడా నేర్పిస్తున్నారు. ఫలితంగా విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలలోనే కాదు, వ్యక్తిత్వ వికాసంలోనూ ముందంజలో నిలుస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల తల్లిదండ్రులు ఈ పాఠశాలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను చేర్పిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఈ పాఠశాల ఆదర్శ విద్యాసంస్థగా గుర్తింపు పొందుతోంది.

**విద్యార్థుల సంఖ్య తగ్గని పాఠశాల:**
ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో అనేక ప్రైవేట్ పాఠశాలలు సమ్మర్ క్యాంపెనింగ్ చేస్తున్నారు. కానీ ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎలాంటి క్యాంపెనింగ్ చేయక పోవడం విశేషం. విద్యార్థులను ఆకర్షించే ఎలాంటి ప్రయత్నం చేయకపోయినా విద్యార్థుల సంఖ్య తగ్గకపోవడం ఆ విద్యా సంస్థకు ఉన్న ప్రత్యేకతని చెప్పవచ్చు ప్రతి ఉపాధ్యాయుడికి కొత్తవారిని జాయిన్ చేయించటానికి టార్గెట్ ఇచ్చి ఇబ్బందులను గురి చేసే పాఠశాలలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పుటి వరకు ఎలాంటి ప్రచారం చేయకపోవడం గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన బోధన శాస్త్రీయ విధానాలు, సృజనాత్మక, క్రమశిక్షణతో కూడిన విధ్యా బోధన ఈ కారణాలతోనే తల్లిదండ్రులు విశ్వాసంతో తమ పిల్లలను ఆ పాఠశాలలో చేర్పిస్తున్నారు. వేసవి కాలంలో ఎలాంటి ప్రత్యేక ఆకర్షణలు లేకున్నా, పాఠశాల నాణ్యతే విద్యార్థుల సంఖ్యను నిలబెడుతోంది. తల్లిదండ్రులు కూడా అభిప్రాయపడుతూ, "పిల్లల భవిష్యత్తు కోసం మాకు కావలసింది ఆకర్షణీయమైన ప్రోగ్రామ్‌లు కాదు, మంచి బోధన, నాణ్యమైన విద్య. ఈ పాఠశాల అందిస్తోంది కాబట్టి విద్యార్థులు పెరుగుతున్నారు" అని పేర్కొంటున్నారు.

**ఉపాధ్యాయుల శ్రమకు గుర్తింపు:**
సాధారణంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు 10 నెలలు కొన్ని పాఠశాలలు 11 నెలలు మాత్రమే జీతాలు ఇస్తారు. వేసవి సెలవుల్లో జీతం లేకపోవడం వల్ల చాలా మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతుంటారు. ఏ నెల జీతం ఆ నెల ఖర్చులకే సరిపోతుంది. రెండు నెలలు జీతాలు రాకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ ఈ పాఠశాల మాత్రం టీచర్ల శ్రమను గౌరవిస్తూ 12 నెలలపాటు క్రమంగా జీతాలు చెల్లిస్తున్న ఏకైక విద్యాసంస్థగా పేరు తెచ్చుకుంది. ఉపాధ్యాయులు కూడా దీన్ని హర్షిస్తూ, "మా శ్రమకు విలువ ఇస్తున్న పాఠశాలలో పనిచేస్తున్నామన్న గర్వం ఉంది" అని చెబుతున్నారు. ఈ విధానం వల్ల టీచర్లు ఆర్థికంగా స్థిరంగా ఉండి, మరింత కట్టుబాటుతో బోధనలో నిమగ్నమవుతున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంలో ఇదే ప్రధాన కారణంగా నిలుస్తోంది. తల్లిదండ్రులు కూడా ఈ పాఠశాలను ప్రశంసిస్తూ, "టీచర్లకు ఇచ్చే గౌరవం వల్ల పిల్లలకు కూడా మంచి విద్య అందుతోంది" అని చెబుతున్నారు.



**విద్యా, వినోదం, వ్యాయామం:**
కేవలం చదువులకే పరిమితంగా కాకుండా పిల్లల్లో ఆరోగ్యాన్ని ఉల్లాసాన్ని పెంచే ఆటలు ఆడిపించటం వల్ల వారిలో మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని ప్రతిరోజు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిచే కబడ్డీ, ఖో ఖొ, క్యారం, చెస్ ఫుట్ బాల్, వాలీబాల్ లాంటి ఆటలు ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క వారం చొప్పున ఆటల్లో మెలుకువలు నేర్పుతుంటారు. విద్యార్థుల ఆసక్తిని బట్టి కరాటే ,నృత్యాలు, హ్యాండ్ రైటింగ్,అబాకస్ ,టైని టైమ్స్ న్యూస్ పేపర్ లాంటి సృజనాత్మకత పెంచే వాటిలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రతి విద్యార్థికి కావలసిన సదుపాయాలను ఈ పాఠశాల కల్పిస్తుంది.

**పిల్లలకు విద్య తో పాటు విజ్ఞానం అవసరం:**
అందమైన అలంకరణతో కూడిన భవనాలు, ఆకర్షణీయమైన ఫర్నిచర్, ఏసీ తరగతులు ఇవన్నీ ఉంటే మా అబ్బాయి బాగా చదువుతాడు అనుకోవటం వంద శాతం పొరపాటే ఈ కాలంలో పిల్లలు వారికి మించిన పుస్తకాల బరువుతో మోయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడైనా ఇప్పుడైనా ఒక తరగతికి ఆరు సబ్జెక్టు లే ఉంటాయి. అదనంగా పిల్లలపై భారం మోపి ఆర్థికంగా ఆరోగ్యంగా పిల్లల మానసిక స్థితిని కోల్పోతున్నారు. మాంటిస్సోరి పాఠశాలలో చదువు ఆటలు పాటలతో పాటు అన్ని రంగాలలో ముందుంటుంది.

– కోన నాగ రవీందర్ రెడ్డి

# రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంజనీరింగ్ యాజమాన్యాలు



**ఖమ్మం, ఆగష్టు 20 (జనంసాక్షి)**
ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 12 ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, మధర్ థెరిస్సా కళాశాల చైర్మన్ చలసాని సాంబశింరావు, శ్రీచైతన్య కళాశాల చైర్మన్ శ్రీదర్, ప్రియదర్శిని కళాశాల నవీన్, నేషనల్ డిగ్రీ కళాశాల భరత్, ధరిపల్లి కళాశాల కిరణ్, బొమ్మా కళాశాల రాజేశ్వరరావు, కె. ఎల్. ఆర్. కు చెందిన మణి, సాయిస్ఫూర్తి నుండి దాసరి ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ ఖలామ్ నుండి చావా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల ఫీ రీయింబర్స్మెంట్ టోకెన్ అమౌంట్ సుమారు 24 కోట్ల రూపాయలను వెంటనే ఇప్పించాలని వామపక్ష పార్టీల సెక్రటరీలను మరియు ఖమ్మం జిల్లాకు చెందిన 3 మంత్రులను కలవాలని ,ఫీ రీయింబర్స్మెంట్ అనేది కళాశాలలకు సంబందించినది కాదని, ఇది కేవలం విద్యార్థులకు సంబందించిన అంశమని, రీయింబర్స్మెంట్ రావటం జాప్యం జరగటం వలన విద్యార్థులు మానసిక వత్తిడికి లోనవుతున్నారని, దానిని ప్రభుత్వం గ్రహించాలని కోరారు. ఫ్రీ రీయింబర్స్మెంట్ వలన పేద, గ్రామీణ ప్రాంతాలను చెందిన విద్యార్థులు ఈ రోజు సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి, కుటుంబాలు ఉన్నత స్థితికి చేరాయని అని తెలిపారు. ఫీ రీయింబర్స్మెంట్ లో అత్యధిక భాగం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలవే కావున హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలను మినహాయించి మిగిలిన 8 జిల్లాలను రూరల్ జిల్లాలుగా భావించి కళాశాలల యాజమాన్యంతో కలిసి ప్రభుత్వంపై వత్తిడి తేవాలని నిర్ణయించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

,పినపాక, ఆగస్టు 20(జనం సాక్షి):
దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అగ్ర పదంలో ఉండేలా చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. బుధవారం పినపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అన్నారు. రాజీవ్ గాంధీ ముందు చూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి సంచలన నిర్ణయాలు తీసుకుంది రాజీవ్ గాంధీ హయాంలో అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ ఆటకు ఎంపిక అయిన ఖమ్మం కి చెందిన జీడి.హన్సినీ(లక్కీ



ఖమ్మం, ఆగష్టు 20(జనం సాక్షి)
జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఖమ్మం పట్టణం చెందిన జీడి.హన్సినీ(లక్కీ)హన్సినీ హర్వెస్ట్ పబ్లిక్ స్కూల్ లో 11వ తరగతి చదువుతుంది. సర్దార్ పటేల్ స్టేడియం లో వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ వద్ద కోచింగ్ తీసుకొంటుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీపట్నం లో జరిగిన ఎస్ జి ఎఫ్ 15 వాలీబాల్ సెలక్షన్స్ లో ప్రతిభ కనబరచి ఈ నెల 28న పూణే లో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ ఆటకుఎంపిక అయినది. ఆమెను పాఠశాల యజమాన్యం,కుటుంబ సభ్యులు అభినందించారు.

## పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

**బూర్గంపహాడ్ ఆగష్టు 20 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ కైపు లక్ష్మినారాయణరెడ్డి రెండు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు విద్య అందించడం వల్ల భవిష్యత్లో మరింత ఉన్నతస్థాయికి ఎదుగుతూ తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు. ఫ్యాన్లు వితరణ చేసినందుకు ట్రస్టు నిర్వాహకులను పాఠశాల హెచ్ఎం శిరోమణి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పుట్టి రాజేష్, గాదె నర్సిరెడ్డి, సభ్యులు సోము ఆదిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకటనాగిరెడ్డి, ఉపాధ్యాయులు రామారావు, సైదులు, కల్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకం



**మేళ్లచెరువు ఆగస్టు 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో బుధవారం నందీశ్వర విగ్రహానికి, వేద పండితులైన బ్రాహ్మణోత్తములచే, అత్యంత వైభవంగా నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దాదాపు 1124 సంవత్సరాల పూర్వం నాటి ఈ దేవాలయంలో నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకం భక్తులను ఆకట్టుకుంది. సమస్త దోషాలు పరిహారముకై జాతకంలో ఉండే సకల దోషాల నివృత్తికై, పితృ దోష పరిహారానికై, మన జాతకంలో ఉండే దోషాల పరిహారం కొరకు, దేవాలయంలో విశేష పంచామృత రుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందని, ఆలయ అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ, కొంకపాక ధనుంజయ శర్మలు తెలిపారు. ఈనెల 21వ తేదీన దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా, శివ కళ్యాణం జరుగుతుందని, 23 తేదీన అమావాస్య రోజున మహా పర్వదిన పుణ్యకాల సమయంలో, స్వామివారికి రుద్రాభిషేకం చేయటం జరుగుతుందని, దీనివల్ల శని దోష నివారణ కలుగుతుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ కే భాస్కర్, పాలకవర్గ కమిటీ చైర్మన్ శాంగంరెడ్డి శంబిరెడ్డి,, ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన కాకునూరి భాస్కర్ రెడ్డి, గజ్జల శంకర్ రెడ్డి, తవిడిశెట్టి నాగేశ్వరరావు, బోగాల కొండారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో కోదాడ ఫారెస్ట్ బీట్ అధికారి..

## లంచం తీసుకుంటూ..రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఏసీబీ..



**కోదాడ, ఆగస్టు 20 (జనం సాక్షి):** కోదాడ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఫారెస్ట్ బీట్ అధికారి అనంతుల వెంకన్న బుధవారం నల్గొండ రేంజ్ యూనిట్ ఏసీబీ అధికారులకు పట్టు పడ్డారు.... వివరాలు ఇలా ఉన్నాయి... కలప వ్యాపారానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఓ ఫిర్యాదుడు నుండి 20వేల లంచాన్ని డిమాండ్ చేశారు.. దీంతో ఆ ఫిర్యాదుదారుడు నల్గొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.. సదరు అధికారులు ఫిర్యాదుదారుడు ఫారెస్ట్ బీట్ అధికారి అనంతుల వెంకన్న కు 20000 ఇవ్వగా ఆ సొమ్మును బైక్ ట్యాంక్ కవర్ జేబులో పెడుతుండగా నల్గొండ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని సదరు 20 వేల లంచం మొత్తాన్నిస్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ ఫారెస్ట్ బీట్ అధికారిని అరెస్టు చేసి హైదరాబాదులోని నాంపల్లి ఏసీబీప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తామని నల్గొండ ఏసీబీ అధికారులు తెలిపారు.. వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే చట్టం ప్రకారం చర్యలు తీసుకునేందుకు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ను సంప్రదించాలని.. వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎసిబి అధికారులు తెలిపారు.



చిన్న వయసులోనే ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందని, ఆయన విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు చేసి ఐటి సాంకేతికత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసు గుప్తా, ఉంద్రుగొండ గిరిదుర్గం చైర్మన్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని రమేష్ రెడ్డి నివాసంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

# సింగరేణి ఎంపీడీవోగా పి.శ్రీనివాస్

**కారేపల్లి, అగష్టు20(జనంసాక్షి) :**



సింగరేణి మండల ఎంపీడీవో గా పీ.శ్రీనివాస్ నియమితులైనారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఆర్‌డీవో కార్యాలయంలో పని చేస్తున్న పీ.శ్రీనివాస్ బదిలీపై సింగరేణి ఎంపీడీవో గా వచ్చారు. సింగరేణి ఎంపీడీవో కార్యాలయంలో ప్రస్తుతం ఇంచార్జీ ఎంపీడీవో అయిన ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ నుండి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌కు కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం ఫలికారు. ఈసందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రజలకు చేరేలా కఅషి చేస్తానన్నారు. సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారం, సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు.



# సిద్ధాంత నిబద్ధకు కట్టుబడిన కార్యకర్త పుల్లయ్య

కారేపల్లి, అగష్టు20(జనంసాక్షి) : సిద్ధాంత నిబద్ధకు కటుబడిన కార్యకర్తల పోతురాజు పుల్లయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కఅష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ లు అన్నారు. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య సంస్మరణ కార్యక్రమం బుధవారం జరిగింది. అమరజీవి పోతురాజు పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన నేతలు మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, భూస్వామ్యుల వ్యతిరేక పోరాటాలకు ఉద్యమగడ్డ ఉందన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు ఈ ప్రాంత కార్యకర్తలు కఅషి చేయాలని కోరారు. పుల్లయ్య తండ్రి కోటయ్య, భార్య దేవి, ఇద్దరు కుమారులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, నాయకులు దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, ఎల్లావుల రాములు, పచ్చిపాల రమేష్, నరసయ్య, వెంకన్న, శ్రీను, తిరపయ్య, వీరు, కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు జాల సాంబ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ మృతి కేసులో నిందితుల అరెస్ట్

## సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు,అర్హత లేకున్నా వైద్యం చేసిన నేరమని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు.వైద్య చట్టాల ప్రకారం, ముందస్తు లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బుధవారం సూర్యాపేట డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బయగల శ్రీను తన భార్యకు కడుపునొప్పి రాగా తుంగతుర్తిలో సాయి బాలాజీ హాస్పిటల్ కు తీసుకువచ్చి పరీక్షలు చేయించగా, బిడ్డ అడ్డం తిరిగిందని చెప్పి వైద్యం చేయగా తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఖమ్మంకు తీసుకువెళ్లి వైద్యం చేయించిన తన భార్య చనిపోయిందని,ఆమెకు చికిత్స చేసిన ఆర్ఎంపీ బండి శ్రీనివాస్ తన భార్య మరణానికి కారకుడని బయగల శ్రీను ఫిర్యాదు చేయడంతో తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.ఇందులో ఆర్ఎంపీని విచారించగా మృతురాలి భర్త మూడవసారి కూడా ఆడబిడ్డ ఉందని, అబార్షన్ చేయాలని హాస్పటల్ కు తీసుకుని వచ్చారని, అబార్షన్ చేసే క్రమంలో విజితకు అధిక రక్తస్రావం జరిగిందని, ఖమ్మం తీసుకెళ్లగా చనిపోయినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.తుంగతుర్తి సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేసి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశామన్నారు.బోయగల శ్రీనుకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, శ్రీను భార్య విజిత మూడవసారి గర్భం దాల్చడంతో ఖమ్మంలో స్కానింగ్ చేయించి ఆడపిల్లని తెలియడంతో అబార్షన్ చేయించాలన్న ఉద్దేశంతో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ బండి శ్రీనివాస్ ను సంప్రదించి అబార్షన్ చేయడానికి పూనుకున్నారని తెలిపారు. ఏ1 బండి శ్రీనివాస్ ఏ7 పానుగంటి సతీష్ తో కలిసి ఐదో నెల గర్భవతి అయిన విజితకు శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో సాయి బాలాజీ హాస్పిటల్ అబార్షన్ చేశారన్నారు.ఈ అబార్షన్ వికటించి తీవ్ర రక్తస్రావం జరగడంతో ఆమె మృతి చెందారని తెలిపారు.5వ నెల గర్భవతి అయిన విజితకు ఆమె భర్త ఖమ్మంలో ఏ5 తుమ్మచర్ల అరుణ అనే నర్సును సంప్రదించి లింగ నిర్ధారణ పరీక్ష చేయించారని అన్నారు.ఈ పరీక్షను ఖమ్మం పట్టణంలో ఏ6 పోలంపల్లి కల్పన అనే మహిళ నిర్వహిస్తున్న కల్పన క్లినిక్ నందు చేశారన్నారు.ఖమ్మం పట్టణానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ ఏ3 సంపేట అశోక్ స్కానింగ్ పరికరంతో లింగ నిర్ధారణ పరీక్ష చేశారన్నారు.సంపేట అశోక్ కు ఏ4 పులి వీరభద్రరావు లింగ నిర్ధారణ పరీక్ష చేసే స్కానర్ ను సమకూర్చినట్లు గుర్తించామన్నారు.గర్భంలో ఉన్నది ఆడ మగ అనే లింగ నిర్ధారణ కోసం ముందస్తు పరీక్షలు చేయడం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే వైద్య చట్టాల ప్రకారం, ముందస్తు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇలాంటి వాటికి సహకరించిన, ప్రేరేపించిన ఆలాంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చేస్తామని అన్నారు. గర్భవిచ్ఛితికి సంబంధించిన మందులు అమ్మిన సహకరించిన అలాంటి ఆసుపత్రులను, మెడికల్ షాపులను సీజ్ చేయడానికి మెడికల్ కౌన్సిల్ కి రిఫర్ చేస్తామని తెలిపారు.అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కేసును లోతుగా విచారణ చేసి ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అబార్షన్ చేసిన, దీనికి సహకరించిన ఏడుగురు నిందితులను గుర్తించి, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# తాగునీటి నాణ్యతపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తనిఖీ

కారేపల్లి, అగష్టు20(జనంసాక్షి) : సింగరేణి మండలం గిద్దవారిగూడెంలో ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతపై ఆర్‌డబ్ల్యూఎస్ నరేందర్‌రావు తనిఖీ చేపట్టారు. గ్రామంలో ప్రజలకు అందుతున్న నీటిలో క్లోరిన్ ప్రమాణాలు సరిగా ఉన్నాయా లేదా అన్నది తెలుసుకోవడానికి ఆయన క్లోరిన్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ఆయన మాట్లాడుతూ తాగునీటిలో క్లోరిన్ స్థాయిలు సరిగ్గా ఉండటం ద్వారా మాత్రమే నీటివల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. ప్రతి గ్రామంలో సిబ్బంది నిరంతరం నీటి నమూనాలను పరీక్షించి ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా చూడాలని సూచించారు. ఇంటిలో ఉన్నా నీటి ట్యాంకులను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో విధిగా మంచినీటిని కాచి చల్లార్చినవి తాగాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.